REGD: NO H 18 | విడిప్రతి 0-20పై. | 8-10-65 శుక్రవారం

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 40

# కాశ్మీర్ ఎందుకు భారతదేశ అంతర్భాగంగా వుండాలె?

## అశేషభారతముస్లింల శ్రేయస్సుకేనని శ్రీ ఉస్మాన్ ఆలీఖాన్ ఉద్ఘాటన

"నేను మతాతీత (సెక్యులర్) విధానంపట్ల విశ్వాసం కలవాడిని. అయినా ప్రస్తుతానికి వాదనకొరకు దానిని మరచిపోయి వొకమాట చెప్తాను. కాశ్మీరు ప్రజలు ముస్లింలు. ముఖ్యమంత్రి ముస్లిం. మంత్రి వర్గమూ ముఖ్యంగా ముస్లింలదే. అందువల్ల కాశ్మీర్ పాకిస్తాన్‌లోకి పోయేదానికంటే, ఇండియాలో వుండడం అవసరమంటాను. అది ఇండియాలోవున్నప్పుడే అశేష భారత ముస్లింలకు బలము, శ్రేయము, భద్రత అని నా అభిప్రాయం" అని పార్లమెంటు సభ్యుడు, కాంగ్రెస్‌వాది శ్రీ ఉస్మాన్ ఆలీఖాన్, 6 తేది సాయంకాలం జిల్లాకాంగ్రెస్ అధ్వర్యాన నెల్లూరులో జరిగిన ముస్లింల సభకు అధ్యక్షతవహిస్తూ వుద్ఘాటించారు.

భారత పౌరులందరూ ఒకజాతి, భారత ప్రజలందరూ ఒకటేనని భారత-పాక్ యుద్ధంలో భారత ముస్లిములు ప్రపంచానికి చాటారని కూడా శ్రీ ఉస్మాన్ అలీఖాన్ నొక్కి చెప్పారు.



జాతీయ ముస్లిమ్ ఫ్రంట్ తరఫున రూ. 2532 లు వసూలుచేసి రివెన్యూ మంత్రికి సమర్పించారుకూడా. మళ్ళీమొన్న 6 తేది

అలస్యంగానైనా నెల్లూరు ముస్లిమ్ సోదరులు సభలు, సమావేశాలు జరిపారు. ఈ వక్షంరోజుల్లో రెండు ముస్లిమ్ సభలు జరిగాయి. సభల నిర్వహణ ఎంతో నిండుగా అకర్షవంతంగా వుండినది. గత మాసం 23 తేదిన నెల్లూరు నేషనల్ ముస్లిమ్ ఫ్రంట్ పేర శ్రీ బషీర్ ప్రభృతుల అధ్వర్యాన టౌన్‌హాల్లో పెద్ద యెత్తున సభ జరిగింది. అనాడు టౌన్ హాల్లో జనం కిటకిటలాడారు. ఆ సందర్భంగా దేశ రక్షణనిధికి సింహపురి

జిల్లాకాంగ్రెస్ అధ్వర్యాన శ్రీ ఉస్మాన్ ఆలీఖాన్ అధ్యక్షతన ముస్లిమ్‌లు టౌన్ హాల్లో మరొకసభ జరిపారు. శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, ఆనం సంజీవరెడ్డి గారలు పాల్గొన్నారు. టౌన్ హాల్ పట్ట నంతగా జనువచ్చారు.

ఈసభలో ప్రత్యేకించి చెప్పుకోతగిన అంశం శ్రీ ఉస్మాన్ ఆలీఖాన్‌గారి వుపన్యాసం. ఒడిదుడుకులు లేకుండా, వుత్తేజకరంగా, విషయపూర్ణంగా, విపులంగా, ప్రబోధాత్మకంగా, గంభీరంగా, గొప్పగా మాట్లాడారు. ఇండో-పాక్ సమస్యలను అన్నికోణాలనుండి ప్రస్తావించి కూలంకషంగా చర్చించారు. ముస్లిమ్‌మతం పేరుతో పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానాలను సమూలంగా ఖండించారు.

వారు నెల్లూరు వారైనా, దశాబ్దంపాటు రాజకీయాల్లో మెలిగినవారైనా వారి వుపన్యాసాన్ని నెల్లూరీయులు వినడం యిదే మొదటిసారి. కర్నూలు, అనంతపూరు జిల్లాలలో తనను వుస్మాన్ ఆలీఖాన్‌గా పరిగణిస్తుంటే, నెల్లూరులో మహబూబ్ ఖాన్‌గారి కొడుకు అనిమాత్రం వ్యవహరిస్తుంటారని, అందుకు తాను గర్విస్తున్నానని చెప్పారు.

ఇండో-పాక్ సమస్య పూర్వాపరాలను గూర్చి, ప్రపంచ దేశాలు ప్రదర్శిస్తున్న వైఖరులనుగూర్చి విపులంగా ప్రసంగిస్తూ మతం వొకటైనంతమాత్రంచేత పాకిస్తాన్ భారతదేశాన్ని ఆక్రమించడం భారత ముస్లిమ్‌లు యెన్నడూ సహించరన్నారు. జండాబీది (నెల్లూరులో ముస్లిములు అత్యధికంగా వున్నవీధి) సాదృశ్యాన్ని చెప్తూ యిరుగు పొరుగుగా ప్రక్కప్రక్కన వుండే ముస్లింలలో వొకరి ఇంటిస్థలాన్ని వొకరు ఆక్రమించుకోవడం యెట్లా అంగీకరించరో అట్లనే కాశ్మీర్ యెప్పుడో అంతర్భాగమైపోయిన మన భారత ప్రాదేశిక సమగ్రతకు పాకిస్తాన్ భంగకరంగా వ్యవహరించడం భారతముస్లిమ్‌లు సహించరన్నారు. పాకిస్తాన్ కాశ్మీర్‌లోకి సాయుధ దుండగులను పంపినపుడు కాశ్మీర్ ముస్లిమ్‌లు యిదే మాతృదేశ రక్షణభావంతోనే వారిని పట్టుకొని, మన జవాన్లకు అప్పగించి పాకిస్తాన్ ఆశలను వమ్ము చేశారని చెప్పారు.

హిరేన్ ముఖర్జీ చెప్పిన సామ్యాన్ని వుదహరిస్తూ అందరిమాదిరిగా గాకుండా ముస్లిమ్‌లు మరణించినప్పుడు 6 అడుగుల

—కొరవ 5-వ పేజీలో

రోజంతా వుత్సాహముగా వుండుటకు

## ఆరోగ్యలేహ్యము

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము'ను సేవించిన ప్రొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము. పాలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి - రక్తవృద్ధిపరచుచు మెదడును, దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. అజీర్ణము, కూలకడుపు నొప్పి, కీళ్లనొప్పులను నివారించును. రుచి, సువాసన కలిగియుండును.

ప్రతి యింట నుండదగిన దివ్యౌషధము.

పెద్దడబ్బి రూ. 2-00. శ్యాంపిల్ డబ్బి 0-40 పైసలు

అన్ని మందులషాపులలో దొరకును.

బాబిలాన్ ఫార్మసి, సుతేదారుపేట-నెల్లూరు



జర్మనీవనితల నాగరికతా విన్యాసం. వొంటికి తోలుబొమ్మాయేకాదు, గొడుక్కుకూడా ఆ తోలు అలంకరణే!

# పూలమాల, విందులేని నిధి సమర్పణోత్సవం

## హైదరాబాదు చిత్రపరిశ్రమ వితరణ

ప్రజల్లో ప్రతి వర్గంకూడా దేశరక్షణకోసం శక్తివంచన లేకుండా కృషిచేయాలని సంకల్పించింది. ఒకొకప్పుడు ప్రభుత్వము, నాయకులు ఈ సంకల్పానికి కార్యరూప మిస్తూఉంటారు. వారి మార్గదర్శకత్వం లేకపోయినా, ప్రజలే తమకు తోచినవిధంగా తమ సంకల్పాలకు ఆచరణరూప మిచ్చుకుంటున్నారు.

హైదరాబాదులో ప్రవర్ధమాన మవుతున్న సినీపరిశ్రమ విషయంలో సరిగా ఇదే జరిగింది. ఒకనాడు సెట్టుమీద అక్కడ చేస్తున్న నాగేశ్వరరావుకు మనస్సు నిలకడ లోపించింది. ఎన్నడూలేని మతిమరుపు అందరికీ స్పష్టమైపోయింది.

**మా హైదరాబాదు విలేఖరి**

గుమ్మడికికూడా కలతగానే తోచింది. ఆ రోజున యుద్ధభూమినుంచి వచ్చిన వార్తలు తమ యీస్థితికి కారణమని ఇరువురూ

—కొరవ 5 వ పేజీలో

## బారాబతి రాఫిల్

**21-వ "డ్రా" 31-10-65**

[ఒరిస్సా ప్రభుత్వముచే ఆమోదించబడిన "ధర్మనిధి" లాటరీ]

మాద్వారా టికెట్లు పొందుటకు ఆఖరుతేది 26-10-65 (Prepid)

| | |
|---|---|
| టిక్కెట్టు చందా రూ. 1/- 18 టికెట్టు (పారం) రూ. 12/- | గ్యారంటీ ప్రయిజులు మొత్తం Rs. 2,61,690/- |

| | |
|---|---|
| మొదటి ప్రైజు రు. 1,10,000 | రూ. 27,500/- చొ॥ రెండవ బహుమతులు 2<br>రూ. 13,750/- చొ॥ మూడవ బహుమతులు 2<br>రూ. 5,500/- చొ॥ నాలుగవ బహుమతులు 2<br>రూ. 2,750/- చొ॥ అయిదవ బహుమతులు 2 |

మరియు రూ. 1100/-; 550/-; 275/-; 110/-; 55/- ల వివిధ తరగతుల గ్యారంటీ విధాన ప్రైజులు గలవు.

పోస్టుద్వారా టిక్కెట్లు పొందగోరువారు - పేరు, విలాసము విశదముగా తెలుపవలయును. తపాలు ఖర్చులు అదనముతో మనియార్డరు ఈ దిగువ అడ్రసుకు పంపుడు. వి. పి. పంపబడదు. టిక్కెట్లు వెంటనే పొందగలరు.

స్వంత బాధ్యతలతో కలక్షన్ చేయువారలకు ఆకర్షణీయమైన షరతులు కమీషను పొందుటకు అవకాశములు గలవు - సదవకాశము విడువకుడు

పూర్తి వివరములకు:- ఆథరైజ్డు డిస్ట్రిబ్యూటర్సు Code No. 123.

**N. V. ఆచారి - "శ్రీనివాస్ ట్రస్ట్"**

(అఫీసు టౌన్‌హాలు దక్షిణపుగేటు ఎదుట)

ట్రంకురోడ్డు — నెల్లూరు

